


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 27 జూన్ 2024




## స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఖాతాలో మిగిల్చింది రూ.7 కోట్లు మాత్రమే

* అయిదు నెలల జీతాలకే అవి సరిపోతాయి
* 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.2092 కోట్ల నిధి ఉంటే... ఇప్పుడు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది?
* కార్పొరేషన్ నిధుల్ని ఎటు మళ్లించారు?
* స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాలపై సమీక్షలో ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ విస్మయం





శతఘ్ని న్యూస్: 2020–21 ఆర్థిక సంవత్సరంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఖాతాలో రూ.2092.65 కోట్ల నిధులు ఉంటే ప్రస్తుతం కేవలం రూ.7 కోట్లు మాత్రమే మిగిల్చారా అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్., పర్యావరణ, అటవీ శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు విస్తుపోయారు. బుధవారంనాడు మంగళగిరిలోని నివాసంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాలు, కార్పొరేషన్ కు ఉన్న నిధులు, రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ పాలన సమయంలో కార్పొరేషన్ నిధులు మళ్లింపు అంశంపై చర్చించారు. 2020–21లో రూ.728.35 కోట్లు మాత్రమే ఈ కార్పొరేషన్ వినియోగించింది. 2021–22లో రూ.508 కోట్లు ఖర్చు చేశారు. ఆ ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి రూ.1066.36 కోట్లు ఖాతాలో ఉన్నాయి. అయితే 2022–23 ఆర్థిక సంవత్సరం ప్రారంభం అయ్యేనాటికి కార్పొరేషన్ ఖాతాలో రూ.3 కోట్లు మాత్రమే ఉన్నాయని రికార్డుల్లో నమోదు అయింది. దీనిపై వివరణ ఇవ్వాలని, నిధులు ఎటు వెళ్ళాయి, ఏం చేశారో సవివరంగా పేర్కొనాలని ఉప ముఖ్యమంత్రివర్యులు అధికారులను ఆదేశించారు. ఆ ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రూ.70 కోట్లు నిధులు మంజూరు చేయగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు నిధులు అందించింది. రూ.46 కోట్లు ఖర్చు చేసింది. 2023–24లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధులు, వాటిపై వచ్చిన వడ్డీతో రూ.239 కోట్లు నిధులు సమకూరాయి. ఖర్చు రూ.209 కోట్లు మేర చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికీ మిగిలినవి రూ.7.04 కోట్లు మాత్రమే.

*** స్వచ్ఛాంధ్ర నిధులనూ వదల్లేదు**

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులు సక్రమంగా వినియోగమయితేనే ఈ సంస్థకు నిర్దేశించిన లక్ష్యాలు అందుకోగలమని ఉపముఖ్యమంత్రివర్యులు స్పష్టం చేశారు. దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు సదుద్దేశంతో, ప్రజారోగ్యం కోసం స్వచ్ఛ భారత్ మిషన్ తీసుకువచ్చారని అందులో భాగంగానే స్వచ్ఛాంధ్ర ఏర్పాటైందని తెలిపారు. కేంద్రం ఇచ్చిన నిధులను నెలల తరబడి బ్యాంకు ఖాతాల్లో ఉంచడం, ఆ నిధుల ద్వారా వడ్డీ కూడా లభిస్తున్నా వినియోగించకుండా– ఆపైన ఇతర అవసరాలకు మళ్లించడం అనేది గత ప్రభుత్వ పాలకులు చేసిన ఓ దురదృష్టకర ప్రక్రియ అని శ్రీ పవన్ కళ్యాణ్ గారు తెలిపారు. అందుకు 2022–23 ఆర్థిక సంవత్సరం ప్రారంభం అయ్యేనాటికి కార్పొరేషన్ ఖాతాలో కేవలం రూ.3 కోట్లు మిగల్చడమే ఉదాహరణ అన్నారు. దీన్నిబట్టే వైసీపీ పాలకుల నిధుల మళ్లింపు ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతోందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ లక్ష్యాలను గాలికొదిలేసి, వ్యవస్థలను నిర్వీర్యం చేసేశారని శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పారు. 2020–21 ఆర్థిక సంవత్సరంలో రూ.2092 కోట్లు నిధి ఉంటే... ఇప్పుడు జీతాలకు సరిపడా నిధులు మాత్రమే ఖాతాలో ఉండే పరిస్థితి ఎందుకు వచ్చింది? అని అధికారులను ప్రశ్నించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ లో నిధుల మళ్లింపుపై మరింత లోతుగా సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. నిధులు ఎటు మళ్లించారో, ఎవరి ఆదేశాలతో ఆ పని చేశారో కూడా తెలియచేయాలని, గత అయిదేళ్లలో ఈ సంస్థ చేపట్టిన కార్యక్రమాలను సమగ్రంగా చర్చిద్దామని అధికారులకు ఉప ముఖ్యమంత్రివర్యులు స్పష్టం చేశారు. ఈ సమీక్షలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎమ్.డి., ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సెయింట్ లూయిస్ ఘనంగా జనసేన విజయోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: సెయింట్ లూయిస్, మిస్సోరిలో ఉన్న జనసైనికులు, సార్వత్రిక ఎన్నికల్లో జనసేన సాధించిన ఘనవిజయాన్ని పురస్కరించుకుని జనసేన విజయోత్సవ వేడుకని నిర్వహించారు. ఈ వేడుకలో జనసైనికులు, వీరమహిళలు మరియు మెగా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులు, అబ్బాయిలు మరియు అమ్మాయిలు తమ అట పాటలతో వచ్చిన జనసైనికులని అలరించారు. ఈ కార్యక్రమంలో విందు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని శ్రీనివాస్ లొట్టల, సత్య గాజుల, అశోక్ సింగిరికొండ, పవన్ దాసం మరియు యల్లమంద అల నిర్వహించారు. వీరితోపాటు విజయ్ సాక్షి, వెంకట్ బండి, శ్రీని కంకిపాటి, శ్రీధర్ కొండేపూడి, కిశోర్ జాంగా, అప్పారావ్ పిరాట్ల, కిరణ్మయి వంగల మరియు రమణ బెవర తదితరులు పాల్గొన్నారు. సెయింట్ లూయిస్ ఎన్నారై జనసైనికులు మరియు మెగా అభిమానులు ఈ కార్యక్రమం వీనుల విందులా జరిగిందని తమ సంతోషాన్ని తెలియచేసారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 27 జూన్ 2024






## మంత్రి కందుల దుర్గేష్ కు ఘనస్వాగతం

శతఘ్ని న్యూస్: నిడదవోలు నియోజకవర్గం, జనసేన ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి అయిన కందుల దుర్గేష్ ని నిడదవోలు ఆయన స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిసిన కొవ్వూరు నియోజకవర్గం జనసేన నాయకులు జిల్లా కార్యదర్శి గాయత్రి వేంకటేశ్వరరావు గారు, నియోజకవర్గం ముఖ్య నాయకులు కొప్పాక విజయ్ కుమార్, చాగల్లు మండలం అధ్యక్షులు ఉప్పుటూరి చిరంజీవి, కొవ్వూరు మండలం అధ్యక్షులు సుంకర సత్తిబాబు, కొవ్వూరు మండలం ప్రధాన కార్యదర్శి పెరుగు శివ, అలాగే కొవ్వూరు, చాగల్లు, నిడదవోలు మొదలైన మండలాలు నుంచి నాయకులు, పెద్దలు, అధిక సంఖ్యలో జనసైనికులు, వీరమహిళలు ఆయనకు స్వాగతం పలకడం జరిగింది. అలాగే నిడదవోలు నుంచి చాలా మంది ప్రధానోపాధ్యాయులు కూడా పుష్పగుచ్చంతో స్వాగతం పలకడం జరిగింది. తదుపరి అంగన్ వాడి టీచర్లు, సిఎలు అధిక సంఖ్యలో మహిళలు వచ్చి వారి వారి సమస్యలు గురించి మంత్రికి తెలియపరచడానికి ప్రత్యేక మీటింగ్ నిర్వహించటం జరిగింది.

## మా సహనం నశిస్తే తీవ్ర పరిణామాలు తప్పవు: ఆళ్ళ హరి



శతఘ్ని న్యూస్: గుంటూరు, అధికారం కోల్పోయినా వైసీపీ నేతలు తమ అరాచకాలను, దాడులను కొనసాగించటంపై జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు దాడులు చేస్తుంటే అరికట్టలేని స్థితిలో పోలీసులున్నారా అంటూ ప్రశ్నించారు. వైసీపీ మత్తు నుంచి పోలీసులు బయటకు రావాలంటూ హితవు పలికారు. పత్తిపాడు నియోజకవర్గం వట్టిచెరుకూరు మండలం ఎస్సి కాలనీలో టీడీపీ శ్రేణులపై వైసీపీ నేతలు మూకుమ్మడిగా దాడులు చేయడంపై ఆయన బుధవారం ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఐదేళ్లుగా విధ్వంసకాండ సృష్టించిన వైసీపీ నేతలు అధికారం కోల్పోయినా దాడులకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజలు ఛీ కొట్టినా వైసీపీ నేతలకు ఇంకా సిగ్గురాకపోవటం శోచనీయమన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు సహనం వహించమంటూ మా చేతులు కట్టేస్తున్నారని, తమ సహనాన్ని అసమర్థతగా భావిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని వైసీపీ నేతల్ని ఆయన హెచ్చరించారు. ఎన్నికల్లో ఊహించని ఓటమి ఎదురవడంతో జగన్ రెడ్డికి మతిభ్రమించి రాష్ట్రాలు పట్టుకొని తిరుగుతుంటే కార్యకర్తలు మాత్రం దాడులకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసులని కోరారు. మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని, శాంతిభద్రతల విషయంలో పోలీసు వ్యవస్థ కఠినంగా వ్యవహరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి దిశగా వెళ్తున్న క్రమంలో ఇలాంటి దాడులు ప్రగతి నిరోధకంగా మారుతాయని ఆళ్ళ హరి ఆందోళన వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే ఎన్.ఈ.ఆర్ కి స్వాగతం పలికిన డా.విశ్వక్సేన్



శతఘ్ని న్యూస్: ఎచ్చెర్ల నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే ఎన్.ఈ.ఆర్ కి విశాఖ విమానాశ్రయంలో ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డా.విశ్వక్సేన్ స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 18వ సారి రక్తదానం చేసిన బెజ్జో ప్రదీప్



శతఘ్ని న్యూస్: ఇచ్చాపురం, తలతంపర గ్రామానికి చెందిన ఒక మహిళకు అత్యవసరంగా సోంపేట ప్రైవేట్ ఆస్పత్రిలో రక్తం అవసరం అవగా అన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యుడు రాజేష్ మజ్జి ఫోన్ చేసిన వెంటనే సంస్థ సభ్యుడు బెజ్జో ప్రదీప్ మంచి మనస్సుతో వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. రక్తదాన శిబిరం ఎక్కడ జరిగినా, అత్యవసర పరిస్థితుల్లో ఎవరు ఉన్నా తెలిస్తే చాలు వెళ్ళి రక్తదానం చెస్తారు. బెజ్జో ప్రదీప్ యువతకు ఆదర్శం అని అన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## మన స్కూల్ మన బాధ్యత



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం 7వ వార్డు, 13 వ వార్డు, 16 వ వార్డు, 32 వార్డు లలో మరియు తాడేపల్లిగూడెం రూరల్ పుల్లయ్యగూడెం నందు స్టూడెంట్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బొలిశెట్టి రాజేష్ పాల్గొనడం జరిగింది. తాడేపల్లిగూడెం బుధవారం స్థానిక 7వ వార్డు 13 వ వార్డు 16 వ వార్డు 32 వ వార్డులలో మరియు రూరల్ మండలం పుల్లయ్య గూడెం గ్రామంలో మున్సిపల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ జనసేన యువ నాయకులు బొలిశెట్టి రాజేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కచ్చితంగా ఇది మన స్కూల్ మన బాధ్యత అనే విధంగా అందరూ పని చేయాలని ప్రభుత్వం చేయవలసిన పని చేసిన మన వంతుగా మన ఊరు మన స్కూలు అనే విధంగా నాయకులు గ్రామస్తులు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని, ప్రస్తుత శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ స్కూల్స్ అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, అదే విధంగా విద్యార్థులు కూడా ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా మంచి మార్కులు సాధించే విధంగా అందరూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, ఉమ్మడి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అశోక్ గజపతి రాజు పుట్టినరోజు సందర్భంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన జనసేన

శతఘ్ని న్యూస్: విజయనగరం, 42వ డివిజన్, కామాక్షినగర్ లో మాజీ కేంద్రమంత్రి వర్యులు, మాన్సాస్ ట్రస్ట్ చైర్మన్ పూసపాటి అశోక్ గజపతి రాజు పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఉదయం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు జనసేన పార్టీ సీనియర్ నాయకులు, విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు(బాలు), జిల్లా చిరంజీవి యువత ఉపాధ్యాక్షుడు పిడుగు సతీష్, జనసేన పార్టీ యువ నాయకుడు లోపింటి కళ్యాణ్ నోట్ పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు) మాట్లాడుతూ పూసపాటి అశోక్ గజపతి రాజు నీతికి నిజాయితీకు, నిరాడంబరతకు మారుపేరని, వెలకట్టలేని దానాధర్మాలు, విద్యాధానం చేసిన మహానుభావులు అశోక్ గజపతిరాజని, విలువలతో రాజకీయ సేవలు అందించిన ఆదర్శమూర్తి అశోక్ గజపతి రాజు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి యువ నాయకులు పిన్నింటి రమేష్, యాగాటి నలమహారాజు, బి.మధు, సంబాన శ్రీరామాచారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజా పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 27 జూన్ 2024




## పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణకి ఘనస్వాగతం పలకనున్న కూటమి శ్రేణులు

శతఘ్ని న్యూస్: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రస్తుతం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం, బుధవారం జనసేన పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరఘట్టం మండలం జనసేన మండల నాయుకులు మత్స పుండరీకం మాట్లాడుతూ ఎన్.డి.ఏ కూటమి జనసేన పార్టీ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ప్రమాణస్వీకారం తరువాత మొట్టమొదటిసారి పాలకొండ నియోజకవర్గం వస్తున్న సందర్భంగా వీరఘట్టం మండలం జనసేన పార్టీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం టీడీపీ బీజేపీ బలపరిచిన ఎన్.డి.ఏ కూటమి జనసేన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణని గురువారం మద్యాహ్నం 2 గంటలకు పార్వతీపురం నుంచి వీరఘట్టం వరకు భారీ ర్యాలీ ఉంటుంది కనుక ప్రతి ఒక్కరు వచ్చి జయప్రదం చెయ్యాలి అని పుండరీకం పిలుపునిచ్చారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి జనసేన జాని మాట్లాడుతూ వీరఘట్టం గ్రోమోర్ సెంటర్ నుంచి కాలేజీ సెంటర్ వరకు మన ఎమ్మెల్యేని ప్రచార రథంపైన ఊరేగింపుగా తీసుకెళ్లడం జరుగుతుంది. అనంతరం పాలకొండ వరకు భారీ ర్యాలీగా దుర్గాదేవి తల్లి ఆలయంను ఎమ్మెల్యే దర్శనం అనంతరం క్రేన్ తో భారీ పూల దండ వెయ్యడం జరుగుతుంది. ఈ కార్యక్రమం తరువాత ఎలాం జంక్షన్ వరుకు ర్యాలీ అనంతరం బహిరహిరంగ సభ ఉంటుంది. కనుక మన వీరఘట్టం మండలం నుంచి జనసేన పార్టీ పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమంకు రావాలి అని కోరుకుంటున్నాం అలానే నియోజకవర్గం జనసేన పార్టీ నాయుకులు జనసైనికులు వీరమహిళలు మరియు టీడీపీ బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఎన్.డి.ఏ కూటమి జనసేన ఎమ్మెల్యే జయకృష్ణకి పూర్తి స్థాయిలో మద్దతుగా ప్రతి ఒక్కరు పాల్గొనవలిసిందిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు సరిపల్లి అచ్యుత్ ఉపాధ్యక్షులు ఉదయాన చరణ్, కర్నెన సాయిపవన్, నందివాడ పండు, రౌతు గోవిందా రావు, దత్తి గోపాల్, జరజాపు రాజు, రఘుమండల గణేష్, వావిలపల్లి గోవిందనాయుడు బొత్స కార్తీక్, వివిధ గ్రామ జనసేన నాయుకులు జనసైనికులు పాల్గొన్నారు.



## తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

శతఘ్ని న్యూస్: నరసాపురం స్టీమర్ రోడ్డు టేలర్ హై స్కూల్ వద్ద ఉన్న డ్రైనేజీని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ బుధవారం పరిశీలించారు. డ్రైనేజీలో మురుగు రోడ్డుపైకి రావడంతో మున్సిపల్ అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. పట్టణంలో నెలకొన్న పారిశుధ్యం, తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని నాయకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాతాడి కనకరాజు, గంటకృష్ణ, పోలిశెట్టి సాంబ, గట్టెం శ్రీనివాస్, నిప్పులేటి తారక రామారావు, గణేశ్న శ్రీరామ్ తదితరులు ఉన్నారు.



## ప్రజా సమస్యల అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్





శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గంలో తమ సమస్యలు తెలుపుకోవడానికి నియోజకవర్గ పార్టీ కార్యాలయానికి వచ్చిన ప్రజలతో సంభాషించి వారి అర్జీలు స్వీకరించి, తప్పకుండా సమస్యలు తీరుస్తాం అని నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఎస్.జి.టి పోస్టుల సంఖ్యపై అళహరి సుధాకర్ కు వినతిపత్రమిచ్చిన నిరుద్యోగ యువత





శతఘ్ని న్యూస్: కావలి, ఇటీవల కాబినెట్ ఆమోదం పొందిన తొలి సంతకమైన మేగా డిఎస్సిలో నెల్లూరు జిల్లాలో ఎస్.జి.టి పోస్టుల సంఖ్య 104 మాత్రమే ఉన్నాయని కొన్ని పత్రికల సమాచారం ప్రకారం తెలిసిన విషయం. గత ప్రభుత్వము ప్రకటించిన 6100 డిఎస్సి పోస్టులు 16347 కు పెరిగాయి, ఎస్.జి.టి పోస్టులు అన్ని జిల్లాలలో పెరిగినా నెల్లూరు జిల్లా లో మాత్రము అవే 104 చూపించడము జరిగింది. ఇది అత్యంత తక్కువ అని వారు ఇచ్చిన సమాచారం మేరకు 1000కి పైగా ఎస్.జి.టి పోస్టులు ఖాళీగా ఉన్నాయి అని తెలుస్తుంది. కావున మన నెల్లూరు జిల్లాలో కూడా ఎస్.జి.టి పోస్టులను మిగతా జిల్లాలలో పెంచిన విధంగా పెంచెలా చర్యలు తీసుకోవాలని కావలి నియోజకవర్గ ఇంఛార్జి అళహరి సుధాకర్ ను వారు కోరగా వారు వెంటనే డిఈఓని ఫోను లో సంప్రదించగా అది మా కమిషనర్ గారి ద్వారా వెళ్లిన సమాచారం మేరకు అర్జీ ఇస్తే మేము కమిషనర్ గారి దృష్టికి తీసుకు వెళతాను అని తెలిపారు. వెంటనే సుధాకర్ డిఈఓకి లెటర్ పంపుతూ మేము పంపిన ఈ అర్జీ ద్వారా కానీ లేదా మీరు స్వయంగా కానీ తెలిపి త్వరలో రాబోయే డిఎస్సి నోటిఫిచ్ వచ్చేలోపు నెల్లూరు జిల్లాలో ఎస్.జి.టి పోస్టులు కూడా పెరిగేలా చూడగలరని వారిని కోరారు.

## ఐటీ శాఖామంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆకుల ఉమేష్



శతఘ్ని న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర ఐటీ శాఖామంత్రి నారా లోకేష్ ని ఉండవల్లిలోని వారి స్వగృహంలో హిందూపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. హిందూపురం నియోజకవర్గంలో నందమూరి బాలకృష్ణ విజయానికి జనసేన పార్టీ తరుపున చేసిన కృషికి ప్రత్యేకంగా అభినందించారు. స్థానిక సమస్యల పరిష్కరానికి, హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి కూటమి నాయకులు కలిసి కట్టుగా కృషిచేయాలని సూచించారు.

## సచివాలయంలో ప్రధాని, ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి ఫోటోల ఏర్పాటు




శతఘ్ని న్యూస్: పాయకరావుపేట, నక్కపల్లి మండలం, గొడిచెర్ల గ్రామంలో సచివాలయంలో దేశ ప్రధాని మోది, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలను ఆవిష్కరించిన గ్రామ జనసేన టీడీపి నాయకులు. ఈ కార్యక్రమంలోజనసేన నాయకులు మండల జనసేన ఉపాధ్యక్షులు నల్లల రత్నాజి, నాయకులు ఆచంటి వీరబాబు, ఉప్పాటి ఆనంద్, గర్లంక దివాణం, సాయి, పేకేటి సాయి, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టరును మర్యాదపూర్వకంగా కలిసిన తుమ్మి అప్పలరాజు దొర దంపతులు





శతఘ్ని న్యూస్: విజయనగరం జిల్లా నూతన కలెక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని విజయనగరం జనసేన నాయకులు తుమ్మి అప్పలరాజు దొర, తుమ్మి లక్ష్మి రాజ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 27 జూన్ 2024







## పంచాయతీలో సమస్యపై అధికారులను వివరణ కోరిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు






శతఘ్ని న్యూస్: పోలవరం, జీలుగుమిల్లి మండలం, తాటియాకులగూడెం గ్రామ సచివాలయాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ అకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితో ముఖాముఖి కార్యక్రమం పాల్గొనడం జరిగింది. పంచాయతీలో గల సమస్యపై అధికారులను వివరణ కోరడం జరిగింది. అన్ని డిపార్ట్మెంట్లో సరైన పత్రాలు లేకపోవడం, రిజిస్టర్ పాటించకపోవడం, సెక్రటరీ, సర్పంచ్ సంబందించిన అధికారులకు నిర్లక్ష్యంగా ఉంటే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గత ప్రభుత్వం వల్ల పడ్డ ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీలో ఎటువంటి సమస్య ఉన్నా సంబంధిత అధికారులు నేరుగా ఎమ్మెల్యేకి తెలియజేయగలరని తెలిపారు.

## ఆశ్రమం స్కూల్ సందర్శించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



శతఘ్నిన్యూస్: పోలవరం, జీలుగుమిల్లి మండలం, అంకన్నగూడెంలో జి.టి. డబ్ల్యు ఆశ్రమం స్కూల్ (గర్ల్స్) ను సందర్శించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు విద్యార్థులను నేరుగా కలిసి చదువు, ఆహారం, బాత్రూమ్ సదుపాయాలు, భద్రత అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్య ఉంటే నేరుగా ఎమ్మెల్యే కార్యాలయం వచ్చి తెలుపమని స్కూల్ ప్రిన్సిపాల్ కి తెలిపారు.

## ఎంపీడీఓమరియుఎంఆర్ఓలనుమర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: ఆత్మకూర్, అనంత సాగరం మండలం ఎంపీడీఓ మరియు ఎంఆర్ఓ లను జనసేన పార్టీ ఆత్మకూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఖ్యె.ఎస్ భరత్, అనంత సాగరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు రవి ఉదయగిరి, మండల ఉపాధ్యక్షులు వెంకట రమణ రాయల్, పార్టీ నాయకులు జయ ప్రసాద్, రమణయ్య తదితరులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.





## బలిజ కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకి ఘన సన్మానం

శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం నియోజకవర్గం టిడిపి–జనసేన–బిజెపి ఉమ్మడి కూటమి ఎమ్మెల్యేగా అమిలినేని సురేంద్రబాబు ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించి, అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసి, కళ్యాణదుర్గం నియోజకవర్గంకు విచ్చేసిన సందర్భంగా బలిజ కమ్యూనిటీ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుని ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేయించి, బలిజలందరూ ఎమ్మెల్యే సురేంద్రబాబుకి శుభాకాంక్షలు & అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం జనసేన పార్టీ బలిజ కమ్యూనిటీ తరపున జనసేన జిల్లా కార్యదర్శులు రాయల్ లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.




## సన్ లైట్ ఆర్ట్ తో పవన్ కళ్యాణ్ చిత్రపటం

శతఘ్ని న్యూస్: ఇచ్చాపురం మండలం, మండపల్లి గ్రామానికి చెందిన పాతిర్ల సర్వన్ ఇచ్చాపురం రవీంద్రభారతి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. తండ్రి మాజీ సైనికోద్యోగి. అతనికి ముగ్గురు సంతానం, చిన్న వాడైన సర్వన్ కి మొదటి నుండి కళలపై ఆసక్తి ఎక్కువ. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ పై ఉన్న ఎనలేని అభిమానంతో 4 రోజులు పాటు మండుటెండలో ఎంతో శ్రమించి ఈ సన్ లైట్ ఆర్ట్ ను చిత్రీకరించినట్లు తెలిపారు. ఈ సన్ లైట్ ఆర్ట్ ను ఇచ్చాపురం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త దాసరి రాజుకు జనసేన పార్టీ కార్యాలయానికి వచ్చి అందజేశారు. ఈ సందర్బంగా దాసరి రాజు మాట్లాడుతూ సర్వన్ పలువురుకి ఆదర్శప్రాయమని బావి తరాల భవిష్యత్ కు భరోసా కల్పించే నాయకుడు పవన్ కళ్యాణ్ అని, అతనిపై ఉండే అభిమానంతో సన్ లైట్ ద్వారా చిత్రీకరించడం అభినందనీయమని అన్నారు. తనలోని ప్రతిభకి ప్రోత్సాహం అందించవలసిందిగా తల్లిదండ్రులను అభ్యర్థించి, సర్వన్ కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రొక్కల భాష్కర్ శేఖర్ దంగుభాష్కర్ నాగరాజు రుక్మేధ్ర కాగేశ్ తదితరులు పాల్గొన్నారు.



## 45వ డివిజన్ సచివాలయంలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఫోటోల ఏర్పాటు



శతఘ్ని న్యూస్: తిరుపతి, 45వ డివిజన్ సచివాలయానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఫోటోలను 45వ డివిజన్ కు సంబంధించిన అడ్మిన్స్, స్టాఫ్ లు అందజేసి అలాగే 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ మరియు జనసేనపార్టీ కమీటిని పరిచయం చేసి ప్రజలకి ప్రతి సంక్షేమ పథకాన్ని అందేలాగా పనిచేయాలని తెలియజేడం జరిగింది. అదేవిధంగా సచివాలయ సిబ్బంది తెలుగుదేశం మరియు జనసేన పార్టీ కార్యకర్తలతో కలిసి మెలిసి అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగర ప్రధానకార్యదర్శి భునపల్లి మునస్వామి 45వ డివిజన్ అధ్యక్షులు రాజేష్, రమణ, రమణరెడ్డి, సుబ్బారావు, కిరణ్ నాయుడు, సంతోష్, దిలీప్, ఇంధుప్రియ పాల్గొనడం జరిగింది.

## 50 వ డివిజన్ ఇంచార్జిగా మడుగుల మాణిక్యాలరావు



శతఘ్ని న్యూస్: ఏలూరు, 50 వ డివిజన్లో జనసేన పార్టీ మరింత అభివృద్ధి చెందాలనే సదుద్దేశంతో మడుగుల మాణిక్యాలరావుని డివిజన్ ఇన్చార్జిగా మీడియా సమావేశం ద్వారా ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు ప్రకటించడం జరిగింది.